



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మే 17, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## పవర్‌ఫుల్‌గా ఉండాలి

**2034-%35 నాటికి 31,808 మెగావాట్లకు డిమాండ్**

**అందుకు తగినట్లుగా ఉత్పత్తికి ప్రణాళికలు వేయండి**

**క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ, ఫ్లోటింగ్ సోలార్‌పై దృష్టి పెట్టాలి**

**ఓఆర్ఆర్ పొడవునా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయండి**

**సచివాలయం, నెక్లెస్‌రోడ్, కేబీఆర్ పార్క్‌లో స్మార్ట్ పోల్స్**

హైదరాబాద్: రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామిక అభివృద్ధితోపాటు గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో విద్యుత్‌కు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఇంధన శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలి వస్తున్నాయని, భవిష్యత్‌లో పారిశ్రామిక



2లో



## భారత్, అఫ్గాన్ స్నేహ గీతం

**పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు కృతజ్ఞతలు**

**ఏకాకిని చేసే దిశగా భారత్ వ్యూహరచన**

**ప్రాంతీయ ప్రయోజనాల కోసం అఫ్గాన్‌కు స్నేహహస్తం**

**రెండు దేశాల మధ్య మరింత బలపడనున్న సంబంధాలు**

## మంత్రిమండలి రెండుగా చీలిపోయింది

**రేవంత్‌రెడ్డి-భట్టికి మధ్య విభేదాలు..**

**ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించి పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు ప్లాన్**

**రాహుల్ వద్ద 'రేవంత్ ఫైలు'.. త్వరలో కీలక నిర్ణయం :ఏలేటి**



2లో



# దేశాభివృద్ధిని ఉగ్రవాదం అడ్డుకోలేదు

- సైనికుల పోరాటానికి సెల్యూట్
- సూడో సెక్యులరిస్టులకు బుద్ధి చెప్పాలి: పవన్
- సైనికులకు సంఘీభావంగా యాత్రలు: పురందేశ్వరి
- విజయవాడలో ఘనంగా తిరంగా ర్యాలీ

అమరావతి/ విజయవాడ, :'ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటాం. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవు. ఉగ్రవాదం పేరుతో దేశంలోకి ఎవరు వచ్చినా వారికి అదే చివరి రోజు అవుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో విజయవాడలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో చంద్రబాబు మాట్లాడుతూ.. భారతదేశం సైనిక శక్తిలోనే కాదు ఆర్థిక శక్తిలోనూ దూసుకుపోతోందని, 2047 నాటికి ప్రపంచంలో నంబర్ వన్ లేదా నంబర్ టు స్థానంలో నిలవడం ఖాయమన్నారు. పహల్గాం లాంటి సంఘటనలు పునరావృతం అయితే ఆపరేషన్ సిందూర్ లాంటివి పునరావృతం అవుతాయన్నారు. ఉగ్రవాదంపై మన రక్షణ దళాలు చేస్తున్న పోరాటానికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ప్రపంచం గర్వించదగ్గ త్రివిధ దళాలు మన సొంతమని చెప్పుకోవడానికి గర్విస్తున్నానన్నారు. 'పహల్గాం వంటి ఘటనలు చూస్తే రక్తం ఉడికిపోతుంది. రోషం వస్తుంది. భార్య ముందే భర్తను, కొడుకు ముందే తండ్రిని చంపేసిన ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పాలా వద్దా.. వారిని ప్రోత్సహిస్తున్న వారికి బుద్ధి చెప్పాలా వద్దా?' అని చంద్రబాబు ప్రశ్నించారు. మన ఆడబిడ్డల నుదుట తిలకాన్ని చెరిపేసిన ఉగ్రవాదులు ఈ భూమి మీద ఉండటానికి అనర్హులని భావించిన ప్రధాని మోదీ ఆపరేషన్ సిందూర్‌కు శ్రీకారం చుట్టారన్నారు. ఉగ్రవాదులు మన దేశం వైపు కన్నెత్తి చూడకుండా చేయాలనే సంకల్పంతో త్రివిధ దళాలు వారిపై పోరాటం చేశాయన్నారు. 'ఈ పోరాటంలో మురళీ నాయక్ లాంటి వారు వీరమరణం పొందారు. 25 ఏళ్ల వయసున్న మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారు. అలాంటి వారిని

2లో

## 28న పోలవరంపై ప్రధాని మోదీ సమీక్ష

హైదరాబాద్: పోలవరం జాతీయ ప్రాజెక్టు పనులపై ఈనెల 28న ప్రధాని నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించనున్నారు. భూసేకరణ, నిర్వాసితులకు పునరావాస కల్పన, పనుల పురోగతిని సమీక్షించి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఒడిశాల్లో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పబ్లిక్ హియరింగ్(బహిరంగ విచారణ) నిర్వహించడంపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు దిశానిర్దేశం చేయనున్నారు.



## కేటీఆర్‌కు బ్రిటన్ నుంచి మరో ఆహ్వానం

- ఇంతకు ముందు లండన్ లోని బ్రిడ్జ్ ఇండియా సంస్థ నుంచి కేటిఆర్‌కు అహ్వానం
- తాజాగా లండన్ లోని ప్రముఖ ఆటో మొబైల్ ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ నుంచి కేటిఆర్‌కు అహ్వానం
- ఈ నెల 30న వార్విక్ యూనివర్శిటీ సైన్స్ పార్క్‌లోని పరిశోధనా కేంద్రాన్ని ప్రాంభించనున్న కేటిఆర్



## మసూద్ అజార్‌కు రూ.14 కోట్లు

**భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధ్వజం**

**ఉగ్రవాద కార్యకలాపాల కోసం ప్రజల నుంచి పాక్ వసూళ్లని వెల్లడి**



# సరస్వతి పుష్కర మార్గంలో ఎన్నో ఆధ్యాత్మిక క్షేత్రాలు - దర్శించుకుంటే జన్మధన్యమే!



### సరస్వతి పుష్కర మార్గంలో ఆధ్యాత్మిక పరిమళం -

### సరస్వతి పుష్కరానికి వెళ్లే మార్గంలో ఎన్నో దేవాలయాలు

### అంబా అగస్తేశ్వరాలయం, జగన్నాథ స్వామి, బైరవస్వామి ఆలయాలు ఇలా ఎన్నో

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలో ప్రవహించే సరస్వతి నది (అంతర్వాహిని)కి గురువారం నుంచి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఉమ్మడి ఆదిలాబాద్?, కరీంనగర్? జిల్లాల నుంచి వేలాది భక్తులు తరలివస్తున్నారు. సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు మంచిర్యాల జిల్లా మీదుగానే వెళ్లాల్సి ఉంది. నిజామాబాద్?- జగ్దల్?పూర్? 63వ జాతీయ రహదారి భక్తులకు పుష్కర మార్గం. ఈ దారి మీదుగా వెళ్లే భక్తులు మంచిర్యాల జిల్లాలో ఉన్న పలు దేవస్థానాలు సందర్శించుకోవచ్చు. ప్రధానంగా గూడెం సత్యనారాయణస్వామి, అంబా అగస్తేశ్వరాలయం, జగన్నాథ స్వామి, బైరవస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకోవచ్చు.

**రెండో అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం సత్యదేవుడు**

రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన దండేపల్లి మండలం గూడెం సత్యదేవుడి ఆలయాన్ని ఇక్కడ సందర్శించుకోవచ్చు. గోదావరి నది సమీపంలో ఉన్న సత్యదేవుడిని ఆదిలాబాద్?, నిర్మల్?, జగిత్యాల జిల్లాల నుంచి వచ్చే భక్తులు సందర్శించవచ్చు.

**గుట్టల్లో కొలువున్న కాలభైరవస్వామి**

గోదావరి నది జన్మస్థానమైన నాసిక్?-త్రయంబక్ నుంచి మొదలుకొని సముద్రంలో చేరేవరకు మరెక్కడా ఉత్తరదిశగా నది ప్రవహించదు. కాశీలో గంగానది రెండు క్రోసులు ఉత్తరదిశగా ప్రవహిస్తుండగా, చెన్నూరులో గోదావరి అయిదుక్రోసులు ప్రవహిస్తోంది. చెన్నూరు మండలంలోని పొక్కూరు గ్రామం నుంచి కోటపల్లి మండలంలోని పారుపెల్లి గుట్టవరకు గోదావరి ఉత్తర ముఖంగా సాగుతోంది. పారుపెల్లి గుట్టలోని సహజ సిద్ధంగా బండలపై దిగంబరంగా ఉన్న భైరవుడి విగ్రహ రూపాన్ని చూడలేక తిరిగి గోదారమ్మ తల్లి తూర్పు దిశగా వెళ్లిందని స్థల పురాణంలో ఉంది. గుట్టలపై ఉన్న భైరవస్వామికి కొన్నాళ్ల క్రితం అక్కడే ఆలయాన్ని నిర్మించి పూజలు చేస్తున్నారు.

**ఇలా చేరుకోవచ్చు**

63వ జాతీయ రహదారి మీదుగా కాళేశ్వరం వెళ్లే భక్తులు పారుపెల్లి చింత నుంచి ఆలయానికి వెళ్లొచ్చు. చెన్నూరులోని అంబాఅగస్తేశ్వర ఆలయం పురాతనమైంది. 1289లో కాకతీయరాజైన ప్రతాపరుద్రుడు దీన్ని నిర్మించాడు. ద్వాపరయుగంలో అగస్త్య మహాముని ఈ ప్రాంతంలో వచ్చి తపస్సు చేసి ఆలయంలో భారీ శివలింగాన్ని ప్రతిష్ఠించడంతోనే ఆలయానికి అగస్తేశ్వరాలయం అనే పేరు వచ్చిందని స్థల పురాణం. శ్రీకృష్ణ దేవరాయుల కాలంలో మంత్రి తిమ్మరుసుతో రూపొందించిన తమిళం, కన్నడం మిశ్రమ భాషల్లో లిఖించిన శిలాశాసనం నేటికీ ఆలయం ముందు ఉంటుంది. అంబా అగస్తేశ్వరాలయం గర్భగుడిలో 410 ఏళ్లుగా అఖండ దీపం నిరంతరాయంగా వెలుగుతుండటం ఇక్కడి ప్రత్యేకత.

**ఈ విధంగా వెళ్లి దర్శించుకోవచ్చు**

చెన్నూరు సమీపంలోని 63వ జాతీయ రహదారి(చౌరస్తా) నుంచి చెన్నూరు పట్టణంలోని ప్రధానరోడ్డు మార్గం నుంచి ఆలయానికి వెళ్లాలి.

**రెండో పూరిగా చెన్నూరు జగన్నాథాలయం**

చెన్నూరులోని జగన్నాథస్వామి ఆలయం పవిత్ర క్షేత్రంగా విలసిల్లుతోంది. ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథాలయం మాదిరిగానే దేవదారు కర్ర విగ్రహాలే ఇక్కడా ఉన్నాయి. 20 రాతి స్తంభాలతో శిల్పకళ ఉట్టిపడేలా సుమారు 600 ఏళ్ల క్రితం ఆలయాన్ని నిర్మించారు. జగన్నాథస్వామితో పాటు సుభద్రదేవి, బలరామకృష్ణుడు, నరసింహస్వామి, ఆండాళమ్మ, సుదర్శన చక్రం యోగధండం, ఆళ్వార్లతో పాటు ఉత్సవమూర్తులైన మహాలక్ష్మి అలివేలు మంగమ్మ కొలువుదీరి ఉన్నారు.

**ఆలయానికి ఇలా వెళ్లొచ్చు**

పవిత్ర స్నానాల కోసం వచ్చే భక్తులు 63వ జాతీయ రహదారి చౌరస్తా నుంచి పాతబస్టాండ్? మీదుగా ఆలయానికి చేరుకోవచ్చు.

**ప్రత్యేక బస్సులు**

జిల్లా సరిహద్దున ఉన్న కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు సందర్భంగా మంచిర్యాల, చెన్నూరు నుంచి రోజుకు సుమారు 30 ప్రత్యేక బస్సులు నడిపించనున్నారు. వీటిని అదనంగా 1.5 శాతం అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు. పెద్దలు, పిల్లలకు రూ.80, శ్రీరాంపూర్? నుంచి అయితే కాళేశ్వరానికి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.80, శ్రీరాంపూర్? నుంచి అయితే పెద్దలకు రూ.140, పిల్లలకు రూ.70, చెన్నూరు నుంచి కాళేశ్వరం పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50 ఛార్జీలను వసూలు చేయనున్నారు. సాధారణ, ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ప్రయాణం ఉచితమే.

## నేటి నుండి కల్లేపల్లి శ్రీ బంగారం మైసమ్మ తల్లి జాతర

### వేలాదిగా తరలి రానున్న భక్తులు .. ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

మిర్యాలగూడ , మే 16:-( వార్త మిర్రర్) : గిరిజనుల ఆరాధ్య దైవంగా,కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న మండలంలోని కల్లెపల్లిలో వేంచేసియున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరను ఈనెల 17 నుండి 19 వరకు నిర్వహించేందుకు అధికారులు, ఆలయ కమిటీ ముమ్మర ఏర్పాట్లు చేశారు. ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా నిర్వహించే జాతర కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ నుండి దేవాలయం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే జాతర ను గిరిజన సాంప్రదాయం ప్రకారమే కాకుండా, ఆగమ వైదిక శాస్త్ర నిబంధన అనుసరించి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 17న వైశాఖ బహుళ పంచమి సందర్భంగా విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనంతో కార్యక్రమాలు మొదలుపెట్టి సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయం నుండి కల్లేపల్లి వరకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, 18న అమ్మవారికి అభిషేకాలు, బోనాల సమర్పణ చండీ, రుద్రహెూమాలు, 19న గ్రామోత్సవ ఊరేగింపుతో జాతర మహెూత్సవం పూర్తవుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. రెండేళ్లకోసారి జరిగే అమ్మవారి జాతరను ప్రజలు దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ దస్రునాయక్, అజ్మీర బొజ్యా, ధీరావత్ బహదూర్, భూక్య జాను, వాంకుడోతు మంగ్య, ధీరవద్ కిషన్, అమ్ము, మంగ్త, సైదా నాయక్, గంటెపంగు చిన్న సైదులు, సుధాకర్, మాలు, పందిర్ల లక్ష్మమ్మ, బాలు ఉన్నారు.








### పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా పదవ తరగతి విజయోత్సవ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16 : పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచ్. 2024- 25 సంవత్సర వార్షిక పరీక్షా ఫలితాలలో విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులందరికీ,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్న ప్రగడ విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించారు .మొదట కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల చేత పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్న ప్రగడ, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి చేతుల మీదుగా దీప ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపల్ శ్రీలత చన్నప్రగడ తన ప్రసంగంలో అత్యద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. బోధనా సిబ్బంది అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థులను ఉన్నత లక్ష్యాలను సాధించడానికి, ప్రేరేపించింది. కెరియర్ కౌన్సిలింగ్ స్టేషన్లో,పోటీ పరీక్షల సందిగ్ధత కార్యక్రమాలు, విద్య వృత్తిపరమైన ప్రమాణాల ద్వారా వారికి మార్గ నిర్దేశకం చేయడానికి నైపుణ్యం ఆధారిత అభ్యాస అంశాలతో సహా భవిష్యత్తు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు పుష్ప గుచ్చాలను అందించి వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులను ఎంతగానో అభినందించారు.రాబోయే ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆకాంక్షించారు. మొదటి స్థానంలో బి. ఈశ్వర్ సాయి, వైఎస్ఎల్ మేఘన 95 శాతం, ద్వితీయ స్థానంలో డి.సాయి స్వరూప,సుయేష్ మల్హరి హబ్ 94 శాతం,,తృతీయ స్థానంలో ఎస్. సువర్షిత, ఇషిక 92 శాతం ఉత్తీర్ణతతో ఫలితాలను సాధించారు.

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

మందమర్రి మే16: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని పాలచెట్టు పంచముఖ హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగి 25 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న రజితోత్సవ వేడుకల సందర్భంగా వార్షికోత్సవ బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 17 నుండి 22 వరకు నిర్వహించు రజితోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మే 17 నుండి మే 22 వరకు ఆరు రోజులపాటు దేవాలయ 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. సరిగ్గా 25 సంవత్సరాల క్రితం పట్టణంలో పాలచెట్టు సమీపంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని, విగ్రహ ప్రతిష్ట జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అత్యంత వైభవంగా రజితోత్సవ వేడుకలను జరగనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు చిన్న జీయర్ స్వామి, అహెూబిల రామానుజ జీయర్ స్వామి, దేవనాథ రామానుజ జీయర్ స్వామి లు విచ్చేసి, ముగ్గురు యతీశ్వరుల పర్యవేక్షణలో రజితోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భగవంతుని అనుగ్రహానికి అనుగ్రహ పాత్రులు కాగలరని తెలిపారు. ఆరు రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఉంటాయని, చివరి రోజైనా మే 22న హనుమాన్ జయంతి సందర్భంగా మహా కుంభ సంప్రోక్షణ, సీతారాముల కళ్యాణం మహెూత్సవం, తీర్థ ప్రసాద గోష్టి ఉంటాయని, భక్తులందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అర్చకులు గోవర్ధనగిరి అనంత చార్యులు, కృష్ణ చైతన్య ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పిఆర్పి అమలుకై తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలి

మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఉత్పత్తిలో, రక్షణకు ఎంతో శ్రమించి, సమయాభావం లేకుండా పని చేస్తున్న అధికారులకు క్రమం తప్పకుండా రావాల్సిన పిఆర్పిని ఇవ్వకపోవడంతో అధికారులందరూ తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలని సీఎంఓఏఐ సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి పి నరసింహులు, ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్, రామగుండం 1 ఏరియా ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడు ఎం నరేందర్ ల ఆధ్వర్యంలో సిఎంఓఏఐ అత్యవసర సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో 2022- 23 పిఆర్పి గురించి చర్చించి, చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న పిఆర్పి ఇప్పటికి ప్రభుత్వం నుండి అనుమతి రాకపోవడంలో జరుగుతున్న జాప్యంతో అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహులు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ, పిఆర్పి అమలుపై జరుగుతున్న జాప్యంతో అధికారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అసలు పిఆర్పి ఇస్తారా, ఇవ్వరా, అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారన్నారు. పిఆర్పి అనేది అధికారుల జీవితంలో భాగమైన, దీన్ని ఇంతవరకు ఇవ్వకపోవడం సరైనది కాదని తెలిపారు. సింగరేణి అధికారులకు రావాల్సిన పిఆర్పి గురించి ఇదివరకే దాదాపు 24 సార్లు సంబంధిత అధికారులను కలిసిన, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ సమావేశంలో సైతం పిఆర్పి విషయం గురించి మాట్లాడిన, ఇప్పటికీ పిఆర్పి ప్రక్రియ ముందుకు పోవడం లేదని గుర్తు చేశారు. పిఆర్పి అమల్లో జరుగుతున్న జాప్యానికి అసహనం వ్యక్తం చేస్తూ, వివిధ కార్యాచరణలు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశాల్లో తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శి ఆర్ నరేష్, రవి, సంతోష్, బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి వీరన్న, సభ్యులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



# సేంద్రీయ ఎరువులతో రైతులు అధిక దిగుబడి సాధించాలి

## లిఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

మిర్యాలగూడ మే 16:- (వార్త మిర్రర్) శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో రైతులు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు తక్కువ, ఎక్కువ సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించేలా సాగు పద్ధతులు అవలంబించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్ లు కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, మిర్యాలగూడ మండలం జప్తివిరప్పగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్యక్రమ విశిష్టతను రైతుల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచి దిగుబడులు సాధించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కాలానుగుణంగా పంటల మార్పిడి జరగాలని వారన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో సలహాలు, సూచనలివ్వాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ పై విత్తనాలు అందిస్తుందన్నారు. కార్యక్రమ విశిష్టతను పెద్దలకు రైతులకు సాగునీటి సమర్థ వినియోగం తక్కువ యూరియా వాడకంపై ఇంచార్జ్ ఎడిఎ డి.సైదానాయక్ అవగాహన కల్పించారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్ డాక్టర్ లింగయ్య, కెవికే శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ ముఖ్యమైన విత్తనాలను లభ్యతను పంట కోతలలో విత్తనాలు కొనుగోలులో రసీదులను భద్రపరుచుట సమగ్ర పురుగు తెగుళ్ళ మందుల సద్వినియోగం చెట్లు నాటుట పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. నల్గొండ జిల్లా



ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి మిర్యాలగూడ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నసీమా మెహ్రీన్ కూరగాయలు పళ్ళతోటలు పామాయిల్ సాగులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, సహకారాలను వివరించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూతక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని,రసీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగు నీటిని ఆదా చేయండన్నారు. భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలనే అంశాలకు రైతులకు వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్, మత్స్య శాఖ అధికారి కిషోర్, ఆత్మ ఎటిఎం కృష్ణానాయక్, ఆత్మ మిర్యాలగూడ చైర్మన్ శ్రీనివాస్ రావు, తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు రామ్ బాబు, నరసింహ, అభ్యుదయ రైతులు వి.చలపతిరావు, ఎస్కే జిందా, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి.షఫీ, రమేష్ లు పాల్గొన్నారు.

# అందాల పోటీ దారుల కాళ్ళు కడిగి తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు

## మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన, సిపిఐ నేత బంటు

మిర్యాలగూడ మే 16:- (వార్త మిర్రర్) ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అఖిల భారత మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందని వారన్నారు నేటికీ దేశంలో మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప అరికట్టాలని ఆలోచన చేయకపోవడం చాలా విడ్డూరమని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల పేరుతో సుందరాంగులందరిని పిలిపించి తెలంగాణ వంటకాలు, తెలంగాణలో ఉన్న పుణ్యక్షేత్రాలను తెలంగాణ కట్టు బొట్టు సాంప్రదాయాలను చూపించటం చాలా మంచిదని తెలంగాణ ఆడపడుచుల మనోభావాలు దెబ్బతినే విధంగా వరంగల్ లో తెలంగాణ ఆడపడుచులచే సుందరాంగుల కాళ్లు కడిగేయడం తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వారు విచారం వ్యక్తం చేశారు. మహాసభకు అధ్యక్షు వర్గంగా దాసర్ల దుర్గమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర బోతు పద్మ, ఎస్కే




షమీం, డి.శాంతి సిపిఐ మండల కార్యదర్శులు ఎండి.సయీద్, దిరావత్ లింగనాయక్, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, ఎర్ర ప్రమీల, పోలేపల్లి మమత, లింగంపల్లి సైదమ్మ, కోటమ్మ, మచ్చ శైలజ, సైదమ్మ, రజియా, సుశీల, సీత, ఎస్.పద్మ పాల్గొన్నారు



## సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయస్వామి జాతర లో అన్నదానం నిర్వహిస్తున్న సామ ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు.

ఎల్బీనగర్,16 మే : బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న స్వామివారి జాతర శుక్రవారం తో ముగిసింది. సాహెబ్ నగర్ గ్రామానికి చెందిన సామ ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు రాజుల పాటు స్వామి వారి జాతరను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ ప్రజలు అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.మురళీకృష్ణ, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సి.ఎచ్.శ్రీనివాస్, ఆలయ పూజారులు దీన్ దయాల్, హేమంత్ త్రివేది, ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్, నాగరాజు గౌడ్, నాంపల్లి నాగరాజు, బాలరాజు, కొంగరి మహేష్, సందీప్, నారాయణ, భిక్షపతి, కాశీనాథ్, గంగం శివశంకర్, మధు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జాతరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు, పరిసర కాలనీల ప్రజలకు చంద్రకాంత్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



## అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా వెలుగుతున్న కామాక్షి దేవి ఆలయం-పి యాదగిరి గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తమిళనాడు లోని కంచీపురంలో కొలువైన కంచి కామాక్షి ఆలయాన్ని దర్శించుకున్న తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ ఓనర్స్ ర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందుల యాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులతో కంచి కామాక్షి దేవి ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కంచిపురంలో కొలువై ఉన్న కంచిలోని శక్తి పీఠాన్ని నాభి స్థాన శక్తి పీఠం అంటారు, క.. అంటే సరస్వతి రూపం, మా... అనేది లక్ష్మీదేవి రూపం, అక్షి.. అంటే కన్ను అని అర్థం దాన్ని పూర్తి అర్థం కంచిలో అమ్మవారు. సరస్వతి లక్ష్మిగా రెండు కన్నులుగా నివసిస్తుంది అని అన్నారు భారతదేశం లోని అనేక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు వస్తున్నారని తెలిపారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో శ్రీ బ్రహ్మం గారు నివసించిన బనగానపల్లి పట్టణానికి సమీపంలో ఉన్న యాగంటి దేవాలయాన్ని దర్శించుకున్నారు యాగంటి ఒక ప్రసిద్ధ శైవ క్షేత్రం అని తెలిపారు

## ఉపాధ్యాయుల శిక్షణ వాయిదా వేయాలని ముఖ్యమంత్రి కి వినతి. టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16

పన్నెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే శ్రీ సరస్వతీ నదీ పుష్కరాలు ఈ నెల-15 నుండి 16 వరకు 12 రోజులు జరుగనున్నాయి. అట్టి పవిత్ర పుష్కరాలలో తమరు పాల్గొని పుణ్య స్నానం ఆచరించి సరస్వతీ పుష్కరాలలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రి గా చరిత్ర కెక్కడం సనాతన ధర్మానికి గర్వకారణమని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల-20 నుండి 24 వరకు ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని షెడ్యూల్ ఇచ్చారు. శ్రీ సరస్వతీ నదీ పుష్కరాల నేపథ్యంలో ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణను వాయిదా వేసి ఈనెల 27 నుండి నిర్వహించాలని, ఎందుకనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సరస్వతీ నదీ పై జరిగే పుష్కరాలు కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గల ఏకైక పుష్కర ఘాట్ కలదని, కొన్ని ప్రత్యేక పరిస్థితుల వలన అందరు ఒకటి రెండు రోజుల్లో కాకుండా ఈ నెల -26 వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించి తమ మొక్కులు తీర్చుకోవడంలో పై శిక్షణ షెడ్యూల్ తో ఆటంకాలు ఏర్పడతాయని, సనాతన ధర్మం, హిందువుల ఉపాధ్యాయుల అభిమతం మేరకు 20 నుండి 24 వరకు జరిగే ఉపాధ్యాయ శిక్షణ షెడ్యూల్ వాయిదా వేసి ఈ నెల-27 నుండి నిర్వహించాలని తద్వారా అందరి అభిమతాలను గౌరవించినట్లవుతుందని ఉపాధ్యాయులు భావిస్తున్న నేపథ్యంలో హిందూ ఉపాధ్యాయుల కోరికను మన్నించి న్యాయం చేయాలని కోరుతూ మేయిల్, ఎక్స్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి కి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, విద్యాశాఖలను తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



## తుర్క కాశ కార్మికుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావు కి వినతి పత్రం అందజేసిన బడేసాబ్

సంస్థాన్ నారాయణపూర్ మే16 పాల్గొన్నారు ( వార్త మిర్రర్)తెలంగాణ తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో గళం విప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నీ హైదారాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం బడేసాబ్ హరీష్ రావు తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు అతి పేదరికంలో ఉండి బండలు కొట్టుకుంటూ జీవితాన్ని అనుభవిస్తు కుటుంబాన్ని పోషించుకుంటూ కాలం వెళ్లదీసుకుంటున్నారు అని అన్నారు. వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం అసెంబ్లీ సమావేశాలలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మీ గలాన్ని విప్పి మా తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తన్నీరు హరీష్ రావునీ కోరడం జరిగింది.తుర్క కాశ సమస్యలు విన్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు బడేసాబ్ తో మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలపై మా గొంతు విప్పి కార్మికులకు కార్మిక కుటుంబాలకు అభివృద్ధి జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు షేక్ పాషా, పుర్లకుంట జానీ పాల్గొన్నారు.



## రహదారినీ అక్రమించి అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

### మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ మే 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో సిమెంటు రహదారిని ఆక్రమించి మారం శ్రీనివాస్ అనే వ్యక్తి గదులు నిర్మిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని కోరుతూ స్థానికులు పురపాలక కమిషనర్ యూసఫ్ కు ఫిర్యాదు చేశారు. స్థానికుడు జె.శ్రీరామ్మోహన్రావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వినియోగించిన సిమెంటు రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపడుతుండగా స్థానికంగా నడిచి వెళ్లే వారికి వాహనాల వారికి ఇబ్బంది కలుగుతుందన్నారు. గతంలో తమ ఫిర్యాదు చేయడంతో కొంతకాలం నిర్మాణం ఆపేశారని, మళ్లీ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణం నిలిపివేయాలని కోరారు. దీని విషయంలో తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఫిర్యాదు చేసినవారిలో గుండా రమేష్, వెంకటమ్మ మదన్ దుర్గయ్య రాంబాబు లక్ష్మి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, పుష్పలత కస్తూరమ్మ ఉన్నారు



## ఘనంగా శ్రీసాయిదత్త ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

మిర్యాలగూడ , మే 16:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణం రైల్వేకాలనీలో శ్రీసాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున శ్రీనాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, సీత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు




## దుబాయ్ వేదికగా జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ లో హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయ పురస్కారం

### ఎక్స్ లేన్స్ యాంటీ నార్కోటిక్స్ అవార్డు అందుకున్న -సి పి ఆనంద్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

దుబాయ్ వేదికగా జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ లో హైదరాబాద్ పోలీసులు అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు, డ్రగ్స్ నిర్మూలనలో చేసిన కృషికి నార్కోటిక్ వి%శీ%గ్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో దుబాయ్ లో జరిగిన వేడుకల్లో హైదరాబాద్ సిపి సివి ఆనంద్"ఎక్స్ లెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్" అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా సి పి ఆనంద్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది నిరంతర ప్రయత్నాల వల్లే ఈ గౌరవం దక్కిందని అన్నారు



## దేశవార్త సార్వత్రిక కార్మిక సంఘాల సమ్మె జూలై 9 కి వాయిదా

మిర్యాలగూడ, మే 16:-( వార్త మిర్రర్)ఈనెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలు వాయిదా వేసినట్టు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను ముమ్మరంగా అమలు చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ల కొత్తగా అమలు అవుతున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. దేశంలో ఉన్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జులై 9 కి సమ్మెను వాయిదా వేశారని తెలిపారు. సమ్మె విషయంపై సంఘటిత అసంఘటిత రంగ కార్మికులలో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, గుణగంటి రామచంద్రు, బొచ్చు కోటిరెడ్డి, తేలుకుంట్ల పాపిరెడ్డి, భాష పాల్గొన్నారు.



## నీళ్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న- అందే నరేష్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన క్రీ.శే నీళ్ల సత్తయ్య- నీళ్ల సాలమ్మ కుమారుడు నీళ్ల రమేష్ రజిత వివాహ వేడుకలలో సంస్థాన్ నారాయణపురం యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ వారి మిత్రబృందం కలిసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మారగోని శంకర్,అంతటి స్వామి,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు,జర్నలిస్ట్ క్యూ న్యూస్ రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్,సిలివేరు శ్రీశైలం,దాసు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## విజిలెన్స్ కమిటీ మెంబర్ నియామకమైన జిల్లెల్ల రాములు - ఘనంగా సన్మానించిన పాత్రికేయులు

కల్వకుర్తి మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించడం జరిగింది. పాత్రికేయులు తమ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరాజ్, కృష్ణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ లో విద్యుత్ బ్యాటరి ద్విచక్ర వాహనం దగ్ధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 16


జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన నీలి పెద్ద రాము బ్యాటరీ ద్విచక్ర వాహనం షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైంది. తోట వద్ద వ్యవసాయ పనులు చేస్తూ ఉండగా వాహనం నుండి ఒక్కసారిగా పొగలు రావడంతో గమనించిన యజమాని బ్యాటరీ స్విచ్ ఆఫ్ చేసినప్పటికీ దగ్ధమైనట్లు తెలిపారు. ఇట్టి ద్విచక్ర వాహనాన్ని 2024 దసరా పండుగ సందర్భంగా 55 వేలకు కొనుగోలు చేసినట్టు వాహన యజమాని నీలి పెద్ద రాము తెలిపారు.



## పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ 40మందికి చెక్కులను అందజేసిన.. కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 16: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు.శుక్రవారంతుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 40మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతాదృక్పథంతో అందరికీ అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఉచితంగా సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నేతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రోగులు, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని ప్రతిధ్వనించే కవితాసంకలనం 'పహల్గాం' ఆవిష్కరణ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విభిన్న సంస్కృతుల మేళవింపుతో కలిసిమెలిసి జీవిస్తున్న భారతీయ జాతీయ సమైక్యతను, మతసామర స్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే ప్రయత్నంగా పెహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిని పరిగణించాలని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతి, మినీ కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సాహిత్య అకాడమీ, భవాని సాహిత్య వేదిక సంయుక్తంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మూడు పుస్తకాలను ఆవిష్కరించి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటనకు ప్రతిస్పందించి సుమారు 136 మంది రాసిన కవితల సంకలనం 'ప్రహల్గాం' అనీ, దీన్ని డా.వైరాగ్యం ప్రభాకర్ త్వరగా తీసుకొచ్చి భారతీయుల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేశారని, భారతీయులు కలిసిమెలిసి ఉండే బహుళ సంస్కృతిని విచ్ఛిన్నం చేయాలనే ఉగ్రవాదుల చర్యను కవులు ముక్తకంఠంతో ఖండించారని ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు చెప్పారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడాలనే లక్ష్యంతో కవులంతా కవిత్వం రాసారని ఆయన ప్రశంసించారు. డాక్టర్ గద్వాల సోమన్న రచించిన సప్తతి గేయ సంపుటిని, వైరాగ్యం ప్రభాకర్ గారి సంపాద కత్వంలో వచ్చిన హాస్యవల్లరి కవిత సంకలనాన్ని కూడా ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ రెండు రాష్ట్రాల్లోని కవులు తమ దేశభక్తిని తెలియజేసేలా కవిత్వం రాశారని, దాన్ని పుస్తకంగా తీసుకురావడంలో ఎంతోమంది సహకరించారని పేర్కొన్నారు. శాంతి, సహనం, సమైక్యతల త్రివేణి సంగమంగా కవులు తమ భావాలను పెహల్గామ్ కవితా సంకలనంలో వ్యక్తీకరించారని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు గ్రంథ సమీక్షలో పేర్కొన్నారు. చౌదూరి నరసింహారావు హాస్యవల్లరి పుస్తకాన్ని సమీక్షిస్తూ సమకాలీన సమాజానికి కావాల్సిన మంచి హాస్యాన్ని అందించిన పుస్తకంగా వివరించారు. డా.గద్వాల సోమన్న తన సప్తతి 70వ సంపుటి 'సప్తతి'లో బాలలను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షతో రచించిన గేయాలను ప్రచురించానని దానిలోని కొన్ని గేయాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి డా.నామోజు బాలాచారి, డా.కాచం సత్యనారాయణ, గజివెల్లి సత్యనారాయణ స్వామి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం కవితా సంకలనంలో కవితలు రాసిన కవులను, ఆర్థిక సహకారం అందించిన వారని సత్కరించారు. సభా ప్రారంభానికి ముందు చిరంజీవి వంగరి అపూర్వ, పొర్ల అవంతికల నృత్య ప్రదర్శన ఆహుతులను అందరినీ మెప్పించింది. దేశభక్తిని చాటే కవిత్వాన్ని అత్యంత వేగంగా, అందంగా పుస్తకంగా తీసుకొచ్చిన డా.వైరాగ్యం ప్రభాకర్ ని అందరూ అభినందించారు.

# కొండమల్లేపల్లి ఎస్పిఆర్ పాఠశాలకు ప్రభుత్వ పరమైన అనుమతిలేదు

### విద్యార్థులను చేర్పించి మోసపోవద్దు ఆకారపు నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు




దేవరకొండ మే 16 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ కొండ మల్లేపల్లి పట్టణంలో ఎస్పిఆర్ స్కూల్ కి పర్మిషన్ లేదని, ఆ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి మోసపోవద్దని గౌతమి హై స్కూల్ ఆధ్వర్యంలో ఎస్పిఆర్ దేవరకొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి స్కూల్ అని మభ్య పెట్టి విద్యార్థులను మభ్య పెట్టే విధంగా చూస్తున్నారని, ఇది ఎంతవరకు సరైన పద్ధతి వీటిని తల్లిదండ్రులు గ్రహించి విద్యార్థుల భవిష్యత్తు ఆగం కాకుండా మంచి పాఠశాలను వాళ్ళని ఎంచుకోవాలని కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో, ఐపీఎల్, ఐఐటి, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో పర్మిషన్ లేకుండానే తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గౌతమి హై స్కూల్ యజమాన్యం ఎస్ పి ఆర్ పాఠశాల అని పెట్టి ఇప్పటికే అడ్మిషన్లు చేస్తున్నారని, ఈ పాఠశాల ఓపెనింగ్ పర్మిషన్ ఫైల్ ని వెంటనే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు తిరస్కరించాలని డిమాండ్ చేశారు, వాళ్ళు చూపెట్టే పాఠశాల బిల్డింగ్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాలేదు విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకుండా ఇప్పటికే అడ్మిషన్లు చేస్తూ ఫీజులు వసూల్,ర్యాంకుల కోసమే ఆలోచిస్తూ ఈ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడదామని కార్పొరేట్ ముసుగులో పాఠశాల యజమాన్యం పర్మిషన్ ఫైల్ వేయడం జరిగిందన్నారు.వీటన్నిటిని గమనంలో ఉంచుకొని విద్యను వ్యాపారం కాకుండా విద్యాశాఖ అధికారులు, విద్యార్థులను, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని గౌతమి పాఠశాల పర్మిషన్ ఫైల్ ను రిజెక్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి, ఇద్దిరాములు, బుడిగ వెంకటేష్, రాకేష్, దున్న రవి, రాజేష్, చరణ్, రాము పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి పల్లా వెంకటరెడ్డి సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు

దేవరకొండ మే 16 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు జరిగిన నియోజకవర్గ సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలతో కష్టపడి పండించిన పంట నీటి పాలు అవుతూ రైతుల ఆవేదన చెందుతున్నారని ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు మరింత వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి లను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది నిర్లక్ష్య వైఖరి ఆవలంబిస్తుందని , విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా నిలిచి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేప సుదర్శన్ రెడ్డి ,తూము బుచ్చిరెడ్డి ,ఎస్ కనకాచారి, పోలే వెంకటయ్య ,%ఎం% మైనుద్దీన్,ఉప్పునూతల వెంకటయ్య, కే జయ రాములు, బి అచ్చయ్య పాండురంగారెడ్డి , ఎన్ వెంకటేశ్వర్లు,జె వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## చలో ట్యాంక్ బండ్ సెల్యూట్ ఫర్ ఆర్మీ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ......బిజెపి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16.... శనివారం సాయంత్రం ఐదు గంటలకు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు తిరంగా ర్యాలీ సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ, త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ వారికి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అలాగే యుద్ధంలో మరణించిన సోల్జర్లకు నివాళులు అర్పించడం జరుగుతుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పి ప్రపంచ దేశాల మన్ననలను పొందిన మన ఆర్మీ సిబ్బందికి నడిపించిన మహా నాయకుడు నరేంద్ర మోడీకి అభినందనలు తెలియజేస్తూ సికింద్రాబాద్ హైదరాబాద్ భారత పౌరులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జి.భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం అధ్యక్షుడు శివాజీ, శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం ఉదయం చిలకలుగూడ, సీతాఫల్మండి, ఉస్మానియా యూనివర్సిటీ సికింద్రాబాద్ తదితర ప్రాంతాలలో పర్యటించి చలో ట్యాంక్ బండ్ సెల్యూట్ ఫర్ ఆర్మీ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని వాకర్స్ కు, యువకులకు, క్రీడాకారులకు పలువురికి ప్రత్యక్షంగా కరపత్రాలు ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారత్ గౌడ్, మేకల సారంగపాణి, శివాజీ మాట్లాడుతూ తిరంగా ర్యాలీ చలో ట్యాంక్ బండ్ కార్యక్రమాన్ని సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు యువత మహిళలు పలు సంఘాలు కార్మికులు స్వచ్ఛంద సంస్థల వారు కాలనీ అసోసియేషన్స్ వారు అపార్ట్మెంట్లలో నివసించేవారు కళాకారులు దేశభక్తులందరూ పాల్గొని దేశ రక్షణలో మేము సైతం సిద్ధమని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గిరి,అంబల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్,, బోండ ఉపేందర్ ,స్థానిక బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన..నడికుడ శివ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 16: మహేశ్వరం నియోజకవర్గం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేశారు ఈ సందర్భంగా నడికుడ శివ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుంద అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షులు నడికుడ యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ,నడికుడ శేఖర్, రోహిత్, పోచయ్య ,జంగయ్య నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు పాల్గొనడం జరిగినది



## వివాహ వేడుకల్లో పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం మహాకూటమి సభ్యులు

సంస్థాన్ నారాయణపూర్ మే 16( వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన క్రీ.శే,నీళ్ల సత్తయ్య- నీళ్ల సాలమ్మ కుమారుడు నీళ్ల రమేష్ - రజిత దంపతుల వివాహం కొయ్యలగూడెం రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సంస్థాన్ నారాయణపురం మహాకూటమి సభ్యులు, రసాల యాదయ్య సాగర్, ఉప్పల శీను, వీరమల్ల జంగయ్య గౌడ్, దూసరి శ్రీను, చిలువేరు బుగ్గ రాములు, సంస్థాన్ నారాయణపురం వార్త మిర్రర్ రిపోర్టర్ చిలువేరు జంగయ్య, బొడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు రమేష్, శుభోదయం రిపోర్టర్ విడం సాయి కిషోర్ నేత, సింగం భాస్కర్, బద్దం లింగస్వామి ( స్టాలిన్),శికిలామెట్ల హెమెందేర్, బాకారం పృథ్వీరాజ్ మహాకూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్థాయిమరిచి అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## దేప.భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన

## లక్ష్మీ నరసింహ రెడ్డి,మురుకుంట్ల.అరవింద్ శర్మ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 16: అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి మంచి చేస్తారనే ఉద్దేశంతో ప్రజలు దీవించి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపంచారు...మిమ్మల్ని 3 వ స్దానంలో ఉంచారు..అవగాహన లేకుండా మాట్లాడిన దేప.భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల.అరవింద్ శర్మ మాట్లాడుతూ నిన్న జల్పల్లి మున్సిపాలిటీ ప్రెస్ మీట్ లో అవగాహన లోపంతో మాట్లాడి అభాసు పాలైన దేప భాస్కర్ రెడ్డి మీ స్థాయి మించి మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులందర్నీ కూడా ప్రశ్నిస్తా ఉన్నాం.. జల్పల్లి మున్సిపాలిటీతోపాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్ల నిధులతో మహేశ్వరము నియోజకవర్గము రూపురేఖలు మార్చిన ఘనత లిసబితా ఇంద్రారెడ్డి కే దక్కుతుంది.. గతంలో చేసిన అభివృద్ధి కరపత్రాలు ద్వారా తెలియజేశాము మీ దగ్గర లేకపోతే మరలా పంపిస్తాను కరపత్రము.. చూసి తెలుసుకొని మాట్లాడు.. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల గురించి ప్రత్యేకంగా మాట్లాడావు, ఆ పథకం తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీ, 380 చెక్కులకే పెద్ద గొప్పగా మాట్లాడావు, అదే వేదికలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచడం జరిగింది కావాలంటే బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకో.. పదేపదే రాజీనామా చేయి రాజీనామా చెయ్ అని సబితా ఇంద్రారెడ్డి ని అనడం హాస్యాస్పదంగా ఉన్నదని...ఇదే విషయం మీరు రేవంత్ రెడ్డి కి చెప్పు ఆయనను రాజీనామా చేయించ గలరా అని...ఘాటుగా వ్యాఖ్యానించారు... ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేశారు ఏం అభివృద్ధి చేశారు అని అడిగాడు,.. బరాబర్ లిసబితా ఇంద్రారెడ్డి ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మినిస్టర్,.. నువ్వేంది నువ్వు ఏ అర్హత ఉండి మాట్లాడుతున్నావ్ అది చెప్పు ముందు..జల్పల్లో ఎంటర్ అయ్యేటప్పుడు కమాన్ నుంచి మొదలుకొని నువ్వు ప్రెస్ మీట్ పెట్టిన ఆఫీసు వరకు నీ కారు బ్రేక్ లేకుండా గేరు మార్చకుండా వచ్చిందంటే అది సబితమ్మ చేసిన అభివృద్ధి కదా...రాత్రిపూట మిరమిట్లు కొలిపే కాంతులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన ఘనత సబితా ఇంద్రారెడ్డి ది కదా..నీ స్థాయి మాకు తెలుసు నువ్వు స్థాయి మరిచి సబితా ఇంద్రారెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు తగిన గుణపాఠం చెప్తాం బిడ్డా.పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలు 420 అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు తప్ప,గత ప్రభుత్వం మీదలిసబితా ఇంద్రారెడ్డి మీద ఆరోపణలు చేయడం మీ మూర?త్వానికి నిదర్శనము..ఖబడ్దార్ దేపా భాస్కర్ రెడ్డి మరొకసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం.. అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్ మహేశ్వరం మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మునగపాటి నవీన్ , మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్ , కటికల మహేందర్ మిద్దింటి సిద్ధులు గాజుల శ్రీశైలం ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**-దేపా భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రామిడి రామిరెడ్డి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 16:

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లొ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అనేక నిధులను సమకూర్చి అభివృద్ధి సాధించిన ఘనత గలవారని పేర్కొన్నారు.దేపా భాస్కర్ రెడ్డి తెలియని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే ముందు, కాంగ్రెస్ పార్టీ తమ నాయకులను గెలిపించగల సామర్థ్యం ఉందా అన్నదానిపై ప్రజల మద్దతు తేల్చాలని సవాల్ విసిరారు.ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడుతున్నారా ఒకసారి వార్తాపత్రికలు చదవండి వీడియోలు చూడండి ఆరోజు ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో ప్రోటోకాల్ హోదాలో ఎవరెవరు ఉన్నారు అని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అలానే, కేఎల్ఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏ హోదాతో పంపిణీ చేస్తున్నారో ప్రస్తావించాలన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒక్కటీ అమలు కాలేదని, రైతులకు ఇచ్చిన హామీలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయని విమర్శించారు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. సబితా ఇంద్రారెడ్డి పేదల అభివృద్ధికి అంకితభావంతో పని చేశారు. కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు ప్రజలు అసలు విలువ ఇవ్వడంలేదని, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, భీమిలి జంగారెడ్డి, డిపాల్లాల్ చౌహాన్, సాజిత్, రామ్ నరసింహ గౌడ్, సామ సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బుర్ర మాధవరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత... డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 16... నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక డివిజన్‌లో పలు కాలనీలలో అవగాహన రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ అవగాహన పాంప్లెట్లు ఇంటింటికి పంపిణీ చేస్తూ, ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "డెంగ్యూ వంటి వ్యాధులను నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో కీలకం అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, దోమల ఉత్పత్తిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నెరవేరుస్తే వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చన్నారు.జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో పారిశుధ్యంపై మరింత దృష్టి సారించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. డెంగ్యూ నివారణ కోసం ప్రతి ఇంటిలో పరిశుభ్రత పాటించడం, నిల్వ నీటిని తొలగించడం, నీటి ట్యాంకులను మూయడం, వాడిన ప్లాస్టిక్, చెత్తను సక్రమంగా తొలగించడం వంటి చర్యలు అవసర%శీ% అన్నారు.ప్రభుత్వ సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాలు, విద్యాసంస్థలు, పౌరుల మధ్య సమన్వయం ఉంటే మాత్రమే డెంగ్యూ వంటి వ్యాధులను పూర్తిగా నియంత్రించగలము. అందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలి.'పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకుని, ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి," అని ప్రజలకు సూచించారు.డెంగ్యూ, చికున్గున్యా, మలేరియా వంటి వ్యాధులను నివారించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనం ఆరోగ్యంగా ఉండేందుకు ఈ చర్యలన్నింటినీ పాటించి, దోమలను తరిమికొడదామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజీ దుర్గాప్రసాద్, రాజశేఖర్ ప్రదీప్, నర్సింగ్, జుబేర్, జాఫర్, ఫరూక్, మహమ్మద్, అశోక్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి


## - ప్రధానోపాధ్యాయురాలు హాబీబునీసాజి




కల్వకుర్తి మే 16 వార్త మిర్రర్ ప్రతినిధి :-బడి ఈడు పిల్లలను తప్పకుండా బడికి పంపించాలని ఊర్కొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హాబీబునీసా అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాశాఖ సౌజన్యం తో పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ సభ్యులతో కలిసి శుక్రవారం విద్యార్థులను బడిలో చేర్పించాలి అనే బ్యానర్ చేబూని బడిబాట కార్యక్రమాన్ని ఊరుకొండ పేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హాబీబునీసా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, కావున మీరు మీ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు. ప్రభుత్వ బడులలో మెరుగైన, మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుంద న్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక స్థితికి అనుగుణంగా, విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు వారికి నైపుణ్యం ఉన్న కోర్సులపై అవగాహన కల్పిస్తూ, పలు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాబట్టి విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపిస్తే విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోవడంతో పాటు, ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ తో పాటు ఉదయం విటమిన్లతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం నాణ్యమైన ఆహారాన్ని అందించడం తోపాటు వృత్తివిద్య కోర్సుల్లో కొంత మెరిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ విద్యా సంవత్సరం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు 10వ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జగన్, పాండు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునీలు జి.భాగ్యలక్ష్మి, శ్వేతారాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుళాయి చార్జీలు వెంటనే చెల్లించాలి

## పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటి కుళాయి బకాయి ఉన్న ప్రజలు వెంటనే వారి వద్దకు వచ్చే వార్డు అధికారులకు నీటి కుళాయి చార్జీలు తక్షణమే చెల్లించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శుక్రవారం ప్రకటనలో కోరారు. కుళాయి చార్జీలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లు తొలగించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు వెంటనే నీటి కుళాయి చార్జీలు చెల్లించి, సహకరించాలని కోరారు.



# మాదాపూర్ లో సర్కారు బడి బాట ర్యాలీ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ నందు ప్రతిశుక్రవారం బడి బాట ముందస్తు కార్యాచరణ లో భాగం గా ఆవాస ప్రాంతంలో బడి బాట ర్యాలీ నిర్వహిస్తూ సర్కారు బడులలో చదివించండి మీ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపండి. ప్రభుత్వ బడి – అమ్మ ఒడి . ప్రభుత్వ పాఠశాలలు – మీ పిల్లల జీవితానికి పునాదులు నినాదాలతో మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల పిల్లల కోసం ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు తెలియజేయడం జరిగింది. అనంతరం సమ్మర్ క్యాంప్ లో భాగం గా టెక్ మహీంద్రా సాఫ్ట్వేర్ ఉద్యోగులు పిల్లలకు బోధనభ్యసన సామగ్రి తయారీ, పిల్లల తో ఆనందకర ఆటలు, మ్యాప్ పాయింటింగ్, తో అభ్యసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు , సీనియర్ టీచర్ ఎస్.బాలామణి , ఇన్స్ట్రక్టర్ శ్రీను,రాములు, ఆయాలు సుశీలమ్మ, సువర్ణ, యశోద , సాఫ్ట్వేర్ ఉద్యోగులు ధరణి, అమృత, హారిక, పూజిత లు పాల్గొనడం జరిగింది.



# పట్టణ సమస్యలు పరిష్కరించాలని ముస్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

మిర్యాలగూడ మే 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో సమస్యలు పరిష్కరించనీ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పరిశోధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో విపరీత అవినీతికి పాల్పడుతున్నాడని, పట్టణాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీకి వెళ్ళితే అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ఒన్ టౌన్ బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, కంగరీ వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, మండల సోములు, నాగరాజు, రవి, రమేశ్, అశోక్,శ్రీను పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వలేరు.! విదేశీ వనితలకు 30 తులాల బంగారమా

## తెలంగాణ మహిళల హామీలను గాల్లోకి వదిలి విదేశీ అందాల భామల మాయలో పడ్డారా.

### సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రభుత్వంపై ఫైర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలకు ఎన్నికల హామీలు ఇచ్చిన కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు స్కూటీలు, ఇతర హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు పరాయి దేశం అందాల భామలకు ఒక్కొక్కరికి 30 తులాల బంగారం ఇస్తామనడం సిగ్గుచేటు, నీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది తెలంగాణ ప్రజల విదేశీ వనితల చెప్పాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలకు పైసలు లేవు, నన్ను ఎవడు నమ్మడం లేదు, ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి ఈ అందాల పోటీలకు 200 కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నావు 108 దేశాల నుంచి వచ్చిన ప్రపంచ సుందరీమణులకు మనిషికి 30 తులాల బంగారం ఎందుకు ఇస్తున్నావు, తెలంగాణ ప్రజలకు చెప్పాలి అని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలు మీ ప్రభుత్వానికి కనపడవు మీరు ఇచ్చిన హామీలపై మీకు బాధ్యత లేదు.! విదేశీ వనితల కాళ్లు తెలంగాణ ఆడపడుచులతో కడిగించినప్పుడే తెలంగాణ విలువ మీకు తెలువదని తేలిపోయింది అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మీ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు కావస్తున్నా ముఖ్యమైన శాఖలను మీ దగ్గర పెట్టుకొని గిన్నిస్ బుక్ రికార్డు ఎక్కుతావా ఏంది అని అన్నారు రాష్ట్రంలోని గ్రామపంచాయతీ లు అస్తవ్యస్తమై, అభివృద్ధి నిధులు లేక గ్రామాన్ని అభివృద్ధి చేసే గ్రామ నాయకులు లేక గ్రామపంచాయతీల అభివృద్ధి కనుమరుగైపోయిందని అన్నారు రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు మీ వ్యతిరేకత స్వార్థంతో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 90 శాతం అభివృద్ధి నిధులు రాకుండా చేశారని ఆరోపించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# బైండోవర్ నిబంధనలను అతిక్రమించిన యువకుడు

## మండల తహశీల్దార్ ఎదుట హాజరు

### పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

మందమర్రి మే 16: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని రామన్ కాలనీ చెందిన పాత నేరస్థుడైన ధనుకుంట్ల మునియప్ప గతంలో మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా, నిందితుడు బైండోవర్ నిబంధనలను అతిక్రమించడంతో శుక్రవారం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ ఎదుట హాజరు పరచడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత నేరస్తుడైన మునియప్ప ను గతంలో సత్ప్రవర్తనతో ఉండుటకు గాను మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని, అయినప్పటికీ ఆ యువకుడు సత్ప్రవర్తనతో ఉండకుండా, మరల నేరాలకు పాల్పడుతుండటంతో బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకు గాను మండల తహశీల్దార్ ఎదుట హాజరు పరిచి, యువకుడికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. మండల తహశీల్దార్ సతీష్ కుమార్ జారి చేసిన నోటీస్ ప్రకారం యువకుడు వారం రోజుల లోపల బైండోవర్ లోని షరతుల ప్రకారం రెండు లక్షల రూపాయలు జరిమానా కట్టాలని, లేని పక్షంలో ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.